అవకాశాలు వస్తేనే మార్పు



జిల్లాకేంద్రంలో బైక్ ర్యాలీలో బుల్లెట్ నడుపుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

స్టేషన్ మహబూబ్‌నగర్/హన్వాడ/మహబూబ్‌నగర్ రూరల్/మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: రాజకీయంగా అవకాశాలు దక్కితేనే బీసీల్లో మార్పు వస్తుందని మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ, గ్రీన్‌బెల్ట్ వద్ద ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 60 శాతం ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. వ్యక్తిగత లాభాలు వదిలేసి బీసీల అభ్యున్నతికి అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. గొర్రెల మందపై పెద్ద పెద్ద తోడేళ్లు దాడికి దిగుతున్నాయని.. అందుకే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, ఈ పదేళ్లలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని.. తనను ఆదరించి మరోసారి గెలిపించాలని మంత్రి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీలో సిబ్బందిని కలిసి తనకు అండగా నిలబడాలని అభ్యర్థించారు. ఇక ఆయనను రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు క్యాంప్ ఆఫీసు వద్ద కలిసి సంఘీభావం తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ పదేళ్లలో మహబూబ్‌నగర్‌ను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. దీనిని కొనసాగించేందుకు తమకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. తాము ఏకగ్రీవంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతునిస్తున్నామని మహబూబ్‌నగర్ మ్యాక్స్ క్యాబ్ యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు ఎం.డి.నిరంజన్, ఉపాధ్యక్షులు రమేష్, లక్ష్మణ్, ఖాదర్, నిజాం తదితరులు న్యూటౌన్‌లోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆయనను కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం సుమారు 50 సభ్యులు పార్టీలో చేరారు. ఇదిలాఉండగా మహబూబ్‌నగర్‌కు చెందిన యువకుడు బి.భరత్‌కుమార్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఇక్కడికి చేరుకున్నారు. మంగళవారం మంత్రిని కలిసి పట్టణ అభివృద్ధిపై సంతోషం వ్యక్తం చేశారు. కాగా, అక్కడి నుంచి ఇంత దూరం వచ్చిన ఆ యువకుడిని మంత్రి అభినందించారు.

మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకుందామని మౌలానా ఖాజా ఫైజొద్దీన్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం పలు మతపెద్దలు, దర్గాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ కోరారు. మంగళవారం రామచంద్రాపూర్, బొక్కలోనిపల్లి, జమిస్తాపూర్, ఓబ్లాయిపల్లి, కోటకదిర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముడా డైరెక్టర్ ఆంజనేయులు, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీదేవి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

కోడూర్‌లో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద హన్వాడ మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలవాలని కొనగట్టుపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం యువకులు మంగళవారం మన్యం కొండకు పాదయాత్రగా బయలుదేరారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మత్స్యసంఘం గ్రామ అధ్యక్షుడు సంజీవ్‌తో పాటు మరో 15మంది యువకులు పాల్గొన్నారు.



పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు



మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన మ్యాక్స్ క్యాబ్ యూనియన్ సభ్యులు



రామచంద్రాపూర్ ప్రచారంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్

ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ/హన్వాడ : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం కనిపించిందని బీజేపీ అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో అప్పన్నపల్లి నుంచి క్లాక్‌టవర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి సభలో ఆయన మాట్లాడుతూ జన సైనికులు తమ వెంటే ఉన్నారని, విజయం తప్పక సాధిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. అమృత్ సిటీ కింద పాలమూరులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉపాధి కల్పించేలా కాలుష్యం లేని పరిశ్రమలను తీసుకొస్తామన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ట్యాక్స్ అనేది లేకుండా చేస్తామన్నారు. 'ఇప్పటికే భూ కబ్జాలు, దౌర్జన్యాలు చేసింది ఎవరయ్యా..! బీసీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కాదా..?' అని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఇంటికి రెండు పింఛన్లు.. అవ్వకు, తాతకు ఇస్తామన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి గతంలో బీజేపీ కార్యకర్తల కృషితో రెండున్నర ఏళ్లు ఎమ్మెల్యే పదవిని అనుభవించి తమ పార్టీని మోసం చేశారని ఆరోపించారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి పాలమూరు ప్రజలకు కుచ్చుటోపీ పెట్టేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి, ఉపాధ్యక్షుడు కృష్ణవర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు కృష్ణానాయక్, ప్రవీణ్ యాదవ్, నారాయణ యాదవ్, జాజం సుబ్రమణ్యం, రమేష్, జయశ్రీ, లక్ష్మీదేవి, కౌన్సిలర్లు ఎ.అంజయ్య, చెన్నవీరన్న, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ మండలకేంద్రంలోని ప్రధాన దారుల వెంట వెళ్తూ బీజేపీ నాయకులు తమ అభ్యర్థి మిథున్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మిథున్‌రెడ్డి సతీమణి రిషికారెడ్డి మంగళవారం జిల్లా కేంద్రంలోని సింహగిరి, హనుమాన్‌నగర్, కొత్తచెరువు రోడ్డు, పాలకొండ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.



జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతున్న మిథున్‌రెడ్డి



ర్యాలీలో పాల్గొన్న బీజేపీ కార్యకర్తలు



హన్వాడలో బీజేపీ కార్యకర్తల ర్యాలీ

ఆలోచించి ఓటు వేయండి



స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ బీఆర్‌ఎస్ అభ్యర్థి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఎన్‌పీ.వెంకటేశ్, వినోద్‌కుమార్, సురేందర్‌రెడ్డి, హనీఫ్, సిరాజ్ ఖాద్రీ, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ముస్లిం సంస్థలు, సంఘాలు మద్దతు ఇస్తున్నట్లు ముస్లిం అడ్వయిజర్ ఫోరం జిల్లా కన్వీనర్ గులాం గౌస్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం మాట్లాడారు. ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. హన్వాడలో నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు.

ప్రజలంతా కాంగ్రెస్ వైపే

అడ్డాకుల/దేవరకద్ర: బీఆర్‌ఎస్ పాలనపై విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసాపేట, అడ్డాకుల మండలాల్లోని గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్‌ఎస్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసించినందున 30న జరిగే ఎన్నికల్లో హస్తం హవా కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శెట్టిశేఖర్, నాగిరెడ్డి, శ్రీహరి, రామన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అధికారం వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయడం ఖాయమని దేవరకద్ర కాంగ్రెస్ అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్రలో భారీ బైక్ ర్యాలీ అనంతరం కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనతో ప్రజలు విసిగి పోయారని అవినీతి అక్రమాలతో ఆ పార్టీ నేతలు వందల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. అరవింద్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి

కేసు నమోదు

హన్వాడ: మండలకేంద్రంలో ఈ నెల 24న రోడ్డుప్రమాదంలో బొలేరో ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవినాయక్ పేర్కొన్నా రు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ మండలం వెంకటాపూర్‌నకు చెందిన డోకూర్ తిర్పతమ్మ, ఆమె కుమారుడు గణేష్ బైక్‌పై హన్వాడలోని బంధువుల ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న బొలేరో ఢీ కొట్టడంతో తల్లీకొడుకులు కిందపడ్డారు. గణేష్ రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా చికిత్స నిమిత్తం అతడిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. మంగళవారం అతని తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు.

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్/చిన్నచింతకుంట/దేవరకద్ర రూరల్/అడ్డాకుల: ఎమ్మెల్యే ఆల మంగళవారం అన్నాసాగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల మంగళవారం చిన్నచింతకుంట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

మరోసారి కారు గుర్తుకు ఓట్లేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. అడ్డాకులలో మంగళవారం బీఆర్‌ఎస్ శ్రేణులు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు లేనిపోని మాటలు చెప్పి ఓట్లను దండుకోవడానికి వస్తున్నాయని, వారి మాయ మాటలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీ కోఆప్షన్ మహిమూద్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మంగళవారం చౌదర్‌పల్లి, హాజీలాపూర్, లక్ష్మీపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్, సర్పంచ్‌లు యుగేంధర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, కొండ శ్రీను, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆ పాఠశాలలకు సెలవు

జడ్చర్ల టౌన్: సాధారణ ఎన్నికలు పురస్కరించుకుని పోలింగ్ కేంద్రం ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు బుధవారం సెలవు ప్రకటించినట్లు ఎంఈఓ మంజులాదేవి తెలియజేశారు. గురువారం మాత్రం అన్ని పాఠశాలలకు సెలవు ఉందని ఆమె వివరించారు. శుక్రవారం పాఠశాలలు యధావిధిగా పనిచేస్తాయని ఆమె వెల్లడించారు.

జ్యోతిబాపూలేకు నివాళి



జడ్చర్ల టౌన్: మహాత్మా జ్యోతిబాపూలేకు వర్ధంతి సందర్భంగా మంగళవారం మున్సిపాలిటీలో ఘన నివాళి అర్పించారు. బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్ నేతృత్వంలో ఎమ్మార్పీ కార్యాలయం వద్ద, ఉమెన్స్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలోనూ కార్యక్రమాలు నిర్వహించారు.

కేంద్ర బలగాల కవాతు

గండేడ్: మండల పరిధిలోని వెన్నాచెడ్, రంగారెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఎన్నికల్లో తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఈసందర్భంగా ఎస్‌ఐ సురేష్ పిలుపునిచ్చారు.

ఎయిడ్స్‌పై అవగాహన

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ, అధ్యాపకులు శైలేష్, శివకుమార్‌సింగ్, గాలెన్న, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలు నమ్మొద్దు



కోయిల్‌కొండ: గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కసారి ప్రజలు గుర్తు చేసుకోవాలని ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని నారాయణపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రతంగ్ పాండురెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ రోడ్ షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తమను గెలిపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మధుసూదన్‌రెడ్డి, రాములుగౌడ్, గడ్డం రాములు, వెంకట్రామిరెడ్డి, యాదిరెడ్డి, కేశవులు, శ్రీధర్, చెన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించి తీరుతాం



నారాయణపేటలో ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: ప్రజా సంక్షేమం...అభివృద్ధి బాటపట్టించిన సీఎం కేసీఆర్‌నేతృత్వంలో రాష్ట్రంలో మరో సారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతున్నదని...ప్రజాధారణతో హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కావడంతో జిల్లా కేంద్రంలోని బారంబావి నుంచి పెద్ద ఎత్తున భారీ ర్యాలీ చేపడుతూ ప్రధాన రహదారి గుండా గులాబీ శ్రేణులు కారు గుర్తుకు ఓటేద్దాం...ఎస్ఆర్‌రెడ్డిని గెలిపిద్దాం అంటూ నినాదాలతో హోరెత్తించారు.

అనంతరం స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రలు పన్నినా నారాయణపేట గడ్డపై గూలాబీ జెండా ఎగరడం ఖాయమని మళ్లీ తొడగొట్టి చెబుతున్నాన్నారు. రాబోయే పది నెలల్లో పాలమూరు రంగారెడ్డి ద్వారా సాగునీరు అందించి రైతుల పాదాలు కడిగి రుణం తీర్చుకుంటామన్నారు. రాదనుకున్న నారాయణపేటను జిల్లాను సాధించి అన్ని రకాలుగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇటీవల నారాయణపేటకు వచ్చిన రేవంత్‌రెడ్డి ఎన్ని పార్టీలు మారాడో చెప్పాలన్నారు. శివకుమార్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఎందుకు రాలేదనేది, డీసీసీ అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించారో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో ఇచ్చిన ఐదు గ్యారంటీలు ఏమయ్యాయో ఈ ప్రాంత ప్రజలకు తెలుసన్నారు. నర్సిరెడ్డి పేరు చెప్పుకొని మంచి పేరున్న పెద్ద మనిషిని కాంగ్రెస్‌నాయకులు బద్నాం ఎందుకు చేస్తారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే వ్యాపారస్తులపై ఐటీ దాడులు జరిగేలా ప్రేరేపించారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఇక్కడ ఐదు మంది ఎమ్మెల్యేలుగా చలామణి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జ్ దేవరి మల్లప్ప పాల్గొన్నారు.



భారీ ఎత్తున హాజరైన జనం

మోసపోతే గోస తప్పదు



నవాబుపేట/ రాజాపూర్/జడ్చర్ల: కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోతే గోస తప్పదని ఆలోచించి ఓటు వేయాలని బీఆర్‌ఎస్ జడ్చర్ల అభ్యర్థి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత పాలకులు కనీస సౌకర్యాలు సైతం కల్పించలేకపోయారని ఆయన తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ కయ్యాలు పెట్టి గెలవాలని చూస్తుందని ఆయన వివరించారు. మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంగళవారం రాజాపూర్‌లో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. డీసీఎంఎస్ చేర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్లలో నిర్వహించిన భారీర్యాలీలో పాల్గొని మాట్లాడారు.

కొల్లూర్ మండలంపై హామీ

నవాబుపేట: కొల్లూర్‌ను మండలం చేస్తామని మంత్రి హరీశ్‌రావు మంగళవారం సర్పంచ్‌తోపాటు గ్రామస్తులకు హైదరాబాద్‌లో హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నెల రోజుల్లో ప్రకటన చేసి, ప్రారంభోత్సవానికి తానే స్వయంగా వస్తానని వారికి వివరించారు. మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, రఘు, రాజు, రాఘుగౌడ్, సేవ్యానాయక్, ఖాజా, కృష్ణయ్యగౌడ్ ఉన్నారు.

అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

జడ్చర్ల టౌన్/ నవాబుపేట: తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే జడ్చర్లను అన్ని విధాలుగా కాపాడుకుని అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం వాహనంలో మున్సిపాలిటిలోని అన్ని వార్డుల్లోనూ తిరుగుతూ మైక్‌ద్వారా ప్రజలను ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్లాట్లు, స్థలాలు కబ్జాలు కాకుండా కాపాడుకుందామని భరోసా కల్పించారు. ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అన్ని చర్యలు తీసుకుని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. అంతకుముందు గంగాపురం గ్రామంలో నిర్వహించిన ప్రచారంలోనూ దౌర్జన్యాలు, కబ్జాలు, అవినీతిలేని పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేభాగ్యం అందించాలని కోరారు. ఇప్పటి వరకు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే వాటిని మరింత విస్తృతం చేస్తానని ప్రకటించారు. మీలో ఒకడిగా మెలుగుతానన్నారు.



ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి

అవకాశాలు వస్తేనే మార్పు


జిల్లాకేంద్రంలో బైక్ ర్యాలీలో బుల్లెట్ నడుపుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

స్టేషన్ మహబూబ్‌నగర్/హన్వాడ/మహబూబ్‌నగర్ రూరల్/మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: రాజకీయంగా అవకాశాలు దక్కితేనే బీసీల్లో మార్పు వస్తుందని మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జ్యోతిబాపూలే వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మావతికాలనీ, గ్రీన్‌బెల్ట్ వద్ద ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 60 శాతం ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. వ్యక్తిగత లాభాలు వదిలేసి బీసీల అభ్యున్నతికి అందరూ కష్టపడి పనిచేయాలన్నారు. గొర్రెల మందపై పెద్ద పెద్ద తోడేళ్లు దాడికి దిగుతున్నాయని.. అందుకే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, ఈ పదేళ్లలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని.. తనను ఆదరించి మరోసారి గెలిపించాలని మంత్రి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఎస్వీఎస్ మెడికల్ కాలేజీలో సిబ్బందిని కలిసి తనకు అండగా నిలబడాలని అభ్యర్థించారు. ఇక ఆయనను రాష్ట్ర ఫొటోగ్రాఫర్ల సంఘం నాయకులు క్యాంప్ ఆఫీసు వద్ద కలిసి సంఘీభావం తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ పదేళ్లలో మహబూబ్‌నగర్‌ను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. దీనిని కొనసాగించేందుకు తమకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. తాము ఏకగ్రీవంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతునిస్తున్నామని మహబూబ్‌నగర్ మ్యాక్స్ క్యాబ్ యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు ఎం.డి.నిరంజన్, ఉపాధ్యక్షులు రమేష్, లక్ష్మణ్, ఖాదర్, నిజాం తదితరులు న్యూటౌన్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయనను కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం సుమారు 50 సభ్యులు పార్టీలో చేరారు. ఇదిలాఉండగా మహబూబ్‌నగర్‌కు చెందిన యువకుడు బి.భరత్‌కుమార్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఈనెల 30న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా ఓటుహక్కు వినియోగించుకోవాలని ఇక్కడికి చేరుకున్నారు. మంగళవారం మంత్రిని కలిసి పట్టణ అభివృద్ధిపై సంతోషం వ్యక్తం చేశారు. కాగా, అక్కడి నుంచి ఇంత దూరం వచ్చిన ఆ యువకుడిని మంత్రి అభినందించారు.

మహబూబ్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించుకుందామని మౌలానా ఖాజా ఫైజొద్దీన్ తెలిపారు. జిల్లా కేంద్రంలో మంగళవారం పలు మతపెద్దలు, దర్గాల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్ కోరారు. మంగళవారం రామచంద్రాపూర్, బొక్కలోనిపల్లి, జమిస్తాపూర్, ఓబ్లాయిపల్లి, కోటకదిర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ముడా డైరెక్టర్ ఆంజనేయులు, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీదేవి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

కోడూర్‌లో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి.శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సతీమణి శారద హన్వాడ మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్‌గౌడ్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలవాలని కొనగట్టుపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం యువకులు మంగళవారం మన్యం కొండకు పాదయాత్రగా బయలుదేరారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మత్స్యసంఘం గ్రామ అధ్యక్షుడు సంజీవ్‌తో పాటు మరో 15మంది యువకులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో పార్టీలో చేరిన మ్యాక్స్ క్యాబ్ యూనియన్ సభ్యులు


రామచంద్రాపూర్ ప్రచారంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్

ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ పథకాలు


జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడుతున్న మిథున్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ/హన్వాడ : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందం కనిపించిందని బీజేపీ అభ్యర్థి ఏపీ మిథున్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో అప్పన్నపల్లి నుంచి క్లాక్‌టవర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడి సభలో ఆయన మాట్లాడుతూ జన సైనికులు తమ వెంటే ఉన్నారని, విజయం తప్పక సాధిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. అమృత్ సిటీ కింద పాలమూరులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉపాధి కల్పించేలా కాలుష్యం లేని పరిశ్రమలను తీసుకొస్తామన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ట్యాక్స్ అనేది లేకుండా చేస్తామన్నారు. 'ఇప్పటికే భూ కబ్జాలు, దౌర్జన్యాలు చేసింది ఎవరయ్యా..! బీసీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కాదా..?' అని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఇంటికి రెండు పింఛన్లు.. అవ్వకు, తాతకు ఇస్తామన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి గతంలో బీజేపీ కార్యకర్తల కృషితో రెండున్నర ఏళ్లు ఎమ్మెల్యే పదవిని అనుభవించి తమ పార్టీని మోసం చేశారని ఆరోపించారు. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి పాలమూరు ప్రజలకు కుచ్చుటోపీ పెట్టేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి, ఉపాధ్యక్షుడు కృష్ణవర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు కృష్ణానాయక్, ప్రవీణ్ యాదవ్, నారాయణ యాదవ్, జాజం సుబ్రమణ్యం, రమేష్, జయశ్రీ, లక్ష్మీదేవి, కౌన్సిలర్లు ఎ.అంజయ్య, చెన్నవీరన్న, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ మండలకేంద్రంలోని ప్రధాన దారుల వెంట వెళ్తూ బీజేపీ నాయకులు తమ అభ్యర్థి మిథున్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మిథున్‌రెడ్డి సతీమణి రిషికారెడ్డి మంగళవారం జిల్లా కేంద్రంలోని సింహగిరి, హనుమాన్‌నగర్, కొత్తచెరువు రోడ్డు, పాలకొండ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేశారు.


ర్యాలీలో పాల్గొన్న బీజేపీ కార్యకర్తలు


హన్వాడలో బీజేపీ కార్యకర్తల ర్యాలీ

ఆలోచించి ఓటు వేయండి



స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందని ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి తాను చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఎన్పీ.వెంకటేశ్, వినోద్‌కుమార్, సురేందర్‌రెడ్డి, హనీఫ్, సిరాజ్ ఖాద్రీ, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ముస్లిం సంస్థలు, సంఘాలు మద్దతు ఇస్తున్నట్లు ముస్లిం అడ్వయిజర్ ఫోరం జిల్లా కన్వీనర్ గులాం గౌస్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం మాట్లాడారు. ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. హన్వాడలో నాయకులు బైక్‌ర్యాలీ నిర్వహించారు.

ప్రజలంతా కాంగ్రెస్ వైపే


మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల/దేవరకద్ర: బీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసాపేట, అడ్డాకుల మండలాల్లోని గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసించినందున 30న జరిగే ఎన్నికల్లో హస్తం హవా కొనసాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శెట్టిశేఖర్, నాగిరెడ్డి, శ్రీహరి, రామన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అధికారం వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయడం ఖాయమని దేవరకద్ర కాంగ్రెస్ అభ్యర్థి జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్రలో భారీ బైక్ ర్యాలీ అనంతరం కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగి పోయారని అవినీతి అక్రమాలతో ఆ పార్టీ నేతలు వందల కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. అరవింద్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్/చిన్నచింతకుంట/దేవరకద్ర రూరల్/అడ్డాకుల: ఎమ్మెల్యే ఆల మంగళవారం అన్నాసాగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల మంగళవారం చిన్నచింతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.

మరోసారి కారు గుర్తుకు ఓట్లేసి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. అడ్డాకులలో మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు లేనిపోని మాటలు చెప్పి ఓట్లను దండుకోవడానికి వస్తున్నాయని, వారి మాయ మాటలను నమ్మవద్దని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి, విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీ కోఆప్షన్ మహిమూద్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం చౌదర్‌పల్లి, హాజీలాపూర్, లక్ష్మీపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్, సర్పంచ్‌లు యుగేంధర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, కొండ శ్రీను, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

హన్వాడ: మండలకేంద్రంలో ఈ నెల 24న రోడ్డుప్రమాదంలో బొలేరో ఢీకొని వ్యక్తికి గాయాలైన ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవినాయక్ పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ మండలం వెంకటాపూర్‌నకు చెందిన డోకూర్ తిర్పతమ్మ, ఆమె కుమారుడు గణేష్ బైక్‌పై హన్వాడలోని బంధువుల ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న బొలేరో ఢీ కొట్టడంతో తల్లీకొడుకులు కిందపడ్డారు. గణేష్ రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. కాగా చికిత్స నిమిత్తం అతడిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. మంగళవారం అతని తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు.

ఆ పాఠశాలలకు సెలవు

జడ్చర్ల టౌన్: సాధారణ ఎన్నికలు పురస్కరించుకుని పోలింగ్ కేంద్రం ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు బుధవారం సెలవు ప్రకటించినట్లు ఎంఈఓ మంజులాదేవి తెలియజేశారు. గురువారం మాత్రం అన్ని పాఠశాలలకు సెలవు ఉందని ఆమె వివరించారు. శుక్రవారం పాఠశాలలు యధావిధిగా పనిచేస్తాయని ఆమె వెల్లడించారు.

జ్యోతిబాపూలేకు నివాళి



జడ్చర్ల టౌన్: మహాత్మా జ్యోతిబాపూలేకు వర్ధంతి సందర్భంగా మంగళవారం మున్సిపాలిటీలో ఘన నివాళి అర్పించారు. బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్ నేతృత్వంలో ఎమ్మార్పీ కార్యాలయం వద్ద, ఉమెన్స్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలోనూ కార్యక్రమాలు నిర్వహించారు.

కేంద్ర బలగాల కవాతు

గండేడ్: మండల పరిధిలోని వెన్నాచెడ్, రంగారెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఎన్నికల్లో తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఈసందర్భంగా ఎస్ఐ సురేష్ పిలుపునిచ్చారు.

ఎయిడ్స్‌పై అవగాహన

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ, అధ్యాపకులు శైలేష్, శివకుమార్‌సింగ్, గాలెన్న, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలు నమ్మొద్దు



కోయిల్‌కొండ: గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కసారి ప్రజలు గుర్తు చేసుకోవాలని ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదని నారాయణపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రతంగ్ పాండురెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ రోడ్ షోలో ఆయన పాల్గొని మాట్లాడారు. నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తమను గెలిపించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు మధుసూదన్‌రెడ్డి, రాములుగౌడ్, గడ్డం రాములు, వెంకట్రామిరెడ్డి, యాదిరెడ్డి, కేశవులు, శ్రీధర్, చెన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించి తీరుతాం


నారాయణపేటలో ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

నారాయణపేట: ప్రజా సంక్షేమం...అభివృద్ధి బాటపట్టించిన సీఎం కేసీఆర్‌నేతృత్వంలో రాష్ట్రంలో మరో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతున్నదని...ప్రజాధారణతో హ్యాట్రిక్ సాధించడం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కావడంతో జిల్లా కేంద్రంలోని బారంబావి నుంచి పెద్ద ఎత్తున భారీ ర్యాలీ చేపడుతూ ప్రధాన రహదారి గుండా గులాబీ శ్రేణులు కారు గుర్తుకు ఓటేద్దాం...ఎస్ఆర్‌రెడ్డిని గెలిపిద్దాం అంటూ నినాదాలతో హోరెత్తించారు.

అనంతరం స్థానిక సత్యనారాయణ చౌరస్తాలో ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రలు పన్నినా నారాయణపేట గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మళ్లీ తొడగొట్టి చెబుతున్నానన్నారు. రాబోయే పది నెలల్లో పాలమూరు రంగారెడ్డి ద్వారా సాగునీరు అందించి రైతుల పాదాలు కడిగి రుణం తీర్చుకుంటామన్నారు. రాదనుకున్న నారాయణపేటను జిల్లాను సాధించి అన్ని రకాలుగా అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇటీవల నారాయణపేటకు వచ్చిన రేవంత్‌రెడ్డి ఎన్ని పార్టీలు మారాడో చెప్పాలన్నారు. శివకుమార్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఎందుకు రాలేదనేది, డీసీసీ అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించారో రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో ఇచ్చిన ఐదు గ్యారంటీలు ఏమయ్యాయో ఈ ప్రాంత ప్రజలకు తెలుసన్నారు. నర్సిరెడ్డి పేరు చెప్పుకొని మంచి పేరున్న పెద్ద మనిషిని కాంగ్రెస్‌నాయకులు బద్నాం ఎందుకు చేస్తారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే వ్యాపారస్తులపై ఐటీ దాడులు జరిగేలా ప్రేరేపించారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఇక్కడ ఐదు మంది ఎమ్మెల్యేలుగా చలామణి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఇన్‌చార్జ్ దేవరి మల్లప్ప పాల్గొన్నారు.


భారీ ఎత్తున హాజరైన జనం

మోసపోతే గోస తప్పదు



నవాబుపేట/ రాజాపూర్/జడ్చర్ల: కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోతే గోస తప్పదని ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ జడ్చర్ల అభ్యర్థి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత పాలకులు కనీస సౌకర్యాలు సైతం కల్పించలేకపోయారని ఆయన తెలిపారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ కయ్యాలు పెట్టి గెలవాలని చూస్తుందని ఆయన వివరించారు. మండల అధ్యక్షుడు నర్సింహులు, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, ఎంపీపీ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మంగళవారం రాజాపూర్‌లో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. డీసీఎంఎస్ చేర్మన్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జడ్చర్లలో నిర్వహించిన భారీర్యాలీలో పాల్గొని మాట్లాడారు.

కొల్లూర్ మండలంపై హామీ

నవాబుపేట: కొల్లూర్‌ను మండలం చేస్తామని మంత్రి హరీశ్‌రావు మంగళవారం సర్పంచ్‌తోపాటు గ్రామస్తులకు హైదరాబాద్‌లో హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నెల రోజుల్లో ప్రకటన చేసి, ప్రారంభోత్సవానికి తానే స్వయంగా వస్తానని వారికి వివరించారు. మార్కెట్ వైస్ చైర్మన్ చందర్‌నాయక్, రఘు, రాజు, రాఘుగౌడ్, సేవ్యానాయక్, ఖాజా, కృష్ణయ్యగౌడ్ ఉన్నారు.

అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

జడ్చర్ల టౌన్/ నవాబుపేట: తనను ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే జడ్చర్లను అన్ని విధాలుగా కాపాడుకుని అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం వాహనంలో మున్సిపాలిటిలోని అన్ని వార్డుల్లోనూ తిరుగుతూ మైక్‌ద్వారా ప్రజలను ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్లాట్లు, స్థలాలు కబ్జాలు కాకుండా కాపాడుకుందామని భరోసా కల్పించారు. ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అన్ని చర్యలు తీసుకుని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. అంతకుముందు గంగాపురం గ్రామంలో నిర్వహించిన ప్రచారంలోనూ దౌర్జన్యాలు, కబ్జాలు, అవినీతిలేని పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేభాగ్యం అందించాలని కోరారు. ఇప్పటి వరకు అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే వాటిని మరింత విస్తృతం చేస్తానని ప్రకటించారు. మీలో ఒకడిగా మెలుగుతానన్నారు.


ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి అనిరుధ్‌రెడ్డి